నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

ఆదివారం SUNDAY 4.8.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+32 పేజీల ఆదివారం అనుబంధం Pages: 12+4+32 Pages SUNDAY supplement

సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 60 ‖ వెల (Price) రూ.8.00


అమావాస్య

ఆదివారం, సూర్యోదయం: 5-56, సూర్యాస్తమయం: 6-48. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం గ్రీష్మ రుతువు ఆషాఢ మాసం తిథి: అమావాస్య సాయంత్రం 4-44 వరకు. నక్షత్రం: పుష్యమి పగలు 1-26 వరకు, తదుపరి ఆశ్లేష. వర్జ్యం: రాత్రి 3-16 నుంచి తెల్లవారుజామున 5-01 వరకు. రాహుకాలం: సాయంత్రం 5-10 నుంచి సాయంత్రం 6-46 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 5-04 నుంచి సాయంత్రం 5-55 వరకు. అమృతకాలం: ఉదయం 6-38 నుంచి ఉదయం 8-20 వరకు. చుక్కల అమావాస్య.




# ప్రజా పాలనా.. పోలీసు రాజ్యమా?

## ప్రజాహక్కులపై రేవంత్ ప్రభుత్వం ఉక్కుపాదం.. అన్నివర్గాల గొంతు నొక్కేస్తున్న సర్కార్

## సీఎం, మంత్రులు పర్యటించినా ముందస్తు అరెస్టులే.. నిరుద్యోగ పోరాటాలపైనా నిర్బంధం

## నియంతృత్వ పోకడలతో అన్నివర్గాలపై కక్షసాధింపు.. రైతులు, జర్నలిస్టులపైనా లాఠీలు

**విద్యార్థులపై పోలీసుల దౌర్జన్యం**

డీఎస్సీ వాయిదా వేయాలని, గ్రూప్స్ పోస్టులు పెంచాలని నిరసన బాటపట్టిన విద్యార్థులపై సిటీ సెంట్రల్ లైబ్రరీ వద్ద పోలీసుల దమనకాండ



8 నెలల్లో రాష్ట్రమంతా ఆగమాగం. రోడ్డెక్కని వర్గం లేదు. నిరసన తెలియజేయని సమూహంలేదు. ప్రభుత్వ వైఖరిని ఎండగట్టని మేధావివర్గం లేదు. అయితే, వీరందరికీ ఒకే ఒక్క సమాధానం. పోలీసులతో అన్నివర్గాల అణచివేత. ప్రశ్నించే గొంతుకలపై పోలీసుల ఉక్కుపాదం. ఎక్కడికక్కడ అరెస్టులతో దమనకాండ. రాష్ట్రంలో నడుస్తున్నది ప్రజాపాలనా..? పోలీసు రాజ్యమా..? ప్రశాంత తెలంగాణ నిర్బంధ తెలంగాణగా మారడానికి ఎంతో సమయం పట్టలేదు. ప్రజాపాలన పోలీసు రాజ్యంగా పరిణమించడానికి 8 నెలలు కూడా పట్టలేదు. పొట్టకూటి కోసం ఆటో నడుపుకొనే ఆటోడ్రైవర్లు, బడిపిల్లలకు ముద్ద పెట్టే మధ్యాహ్న భోజన కార్మికులు, అన్నింటా తామున్నామని ఆపన్నహస్తం అందించే ఆశావర్కర్లు, ఇంటింటా వెలుగులు నింపే విద్యుత్తు కార్మికులు, భావిభారత పౌరులను తీర్చిదిద్దే టీచర్లు, పాలనను పదిలంచేసే సర్పంచులు, పట్నాన్ని అద్దంలా ఉంచే జీహెచ్ఎంసీ కార్మికులు, ప్రజా సమస్యలపై గళాన్ని వినిపించే జర్నలిస్టులు, బీఆర్ఎస్ నాయకులు, ఇంకా భాషా పండితులు, డీఎస్సీ అభ్యర్థులు, గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగార్థులు, పంచాయతీ కార్మికులు, సీఆర్పీలు.. ఇలా చెప్పుకొంటూ పోతే కాంగ్రెస్ సర్కారుపాలనలో పోలీసుల అణచివేతకు గురవ్వని వర్గంలేదు. పోలీసుల కాఠిన్యం రుచిచూడని వ్యక్తిలేదు. ఒక్కొక్కవర్గం అనేక చోట్ల తమ డిమాండ్ల కోసం పోరాటం చేసింది. అయినా ఏ ఒక్కటీ పరిష్కారం కాలేదు. రోడ్డెక్కితే అరెస్టులు. రోడ్డెక్కుతారని అనుమానం వచ్చినా.. ఇండ్లల్లోకి చొరబడి మరీ గృహనిర్బంధం. ఆఖరికి సీఎం వచ్చినా, మంత్రులు వచ్చినా ముందస్తు అరెస్టులు.. ఎక్కడికక్కడ 144 సెక్షన్లు.. ఇది ఒక్క హైదరాబాద్‌లో మాత్రమే కాదు పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, వరంగల్ తెలంగాణ అంతటా ఇదే పరిస్థితి!

› 2

# రోత మాట.. పాత పాట

## వ్యక్తిగత దూషణలకు వేదికైన అసెంబ్లీ సమావేశాలు.. ముఖ్యమంత్రి సహా అందరిదీ అదే తీరు

## సభ్యుల గౌరవం గంగపాలు.. సభానాయకుడిగా హుందాతనం ప్రదర్శించని రేవంత్‌రెడ్డి

## కేసీఆర్ హయాంలోనే సజావుగా సమావేశాలు.. విపక్ష సభ్యులకూ నాడు అభినందనలు

## ఏనాడూ చులకన చేయని బీఆర్ఎస్ పాలన.. గుర్తుచేసుకుంటున్న రాజకీయ విశ్లేషకులు

ప్రజా సమస్యలు పరిష్కారమయ్యే అత్యున్నత వేదిక అసెంబ్లీ. ప్రజాస్వామ్య దేవాలయం అది. తమ సమస్యలకు విముక్తి లభిస్తుందేమోనని కోట్లాదిమంది ఆశగా, ఆసక్తిగా ఎదురు చూసే ఈ వేదిక.. అధికార పక్షం వ్యవహరించిన తీరుతో చిన్నబోయింది. చర్చలను పక్కనపెట్టి.. పక్కదోవ పట్టించి విపక్షాలపై దుమ్మెత్తిపోయడమే లక్ష్యంగా పెట్టుకున్న పాలక పెద్దలు.. ప్రజా సమస్యల ప్రస్తావన రాకుండా జాగ్రత్త పడ్డారు.

అబద్ధాలను అలవోకగా వల్లెవేసిన ప్రతిసారీ అడ్డుకునే ప్రయత్నం చేసిన బీఆర్ఎస్ సభ్యులపై వ్యక్తిగత దూషణలకు దిగారు. విపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేశారు. తమది ప్రజా పాలన అని గొప్పగా చెప్పుకుంటున్న ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీల ఊసెత్తదు. గ్యారెంటీలను గ్యారెంటీగా ఎప్పుడు అమలు చేస్తుందో చెప్పదు. ప్రతిపక్షాలు సమస్యలు లేవనెత్తిన ప్రతిసారీ సభలోకి సంబంధం లేని విషయాన్ని తీసుకొచ్చి నానాయాగీ చేయడం. విజయవంతంగా దానిని పక్కదారి పట్టించి జవాబు చెప్పకుండా బయటపడి ఊపిరి పీల్చుకోవడం.. అసెంబ్లీ జరిగినన్నాళ్లూ ప్రభుతానిది ఇదే తీరు.

అధికార పక్షం మూకుమ్మడి దాడిని ఎదుర్కొంటూనే బీఆర్ఎస్ సభ్యులు ప్రజా సమస్యలపై గళమెత్తారు. అరెస్టులు చేసినా, మార్షల్స్ ఎత్తి పడేసినా తమది ప్రజాపక్షమేనని నిరూపించారు. ప్రభుత్వ తీరుపై అన్ని వైపుల నుంచి విమర్శలు వినిపించినా 'నవ్విపోదురు గాక..' రీతిలో వ్యవహరించడం చూసి ప్రజాస్వామ్య వాదులు సైతం విస్తుపోయారు.



హైదరాబాద్, ఆగస్టు 3 (నమస్తే తెలంగాణ) : కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన తెలంగాణ పూర్తిస్థాయి శాసనసభ సమావేశాలు వ్యక్తిగత దూషణలు, దారిమళ్లింపు రాజకీయాలకు వేదికయ్యాయనే అభిప్రాయాలు సర్వత్రా వినిపిస్తున్నాయి. గత నెల 24 నుంచి శుక్రవారం వరకు 9 రోజులపాటు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు కాంగ్రెస్ సర్కార్ సమాధానం ఇవ్వకపోవడమే కాకుండా వారిపట్ల అమర్యాదగా వ్యవహరించిందని రాజకీయ విశ్లేషకుల నుంచి అభ్యంతరాలు

› 2వ పేజీలో



# ఏడుపుగొట్టు ప్రభుత్వం

**గత ప్రభుత్వంపై పెడబొబ్బలు.. కేసీఆర్‌పై తిట్లు**

**అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్షాల గొంతునొక్కారు**

**ఎవరి సొమ్ముతో రేవంత్ సలహాదారుల నియామకం?**

**వయనాడ్‌కు కాంగ్రెస్ నిధుల నుంచి సాయం చేయాలి**


**రేవంత్‌రెడ్డిని అబద్ధాల కోరుగా గిన్నిస్ గుర్తించాలి**

**4 వేల రూపాయల పింఛనుకు డబ్బులు లేవు కానీ మూసీకి రూ.లక్షన్నర కోట్లు ఖర్చు పెడతారట**

**మీడియాతో మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి**

హైదరాబాద్, ఆగస్టు 3 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ సభ్యులను తిట్టడానికి, అవమానించడానికి, బెదిరించడానికి, కేసీఆర్ మీద ఏడ్వటానికి అసెంబ్లీ సమావేశాలను వాడుకున్నారని మాజీమంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను బుల్డోజ్ సమావేశాలుగా మార్చిందని విమర్శించారు. శనివారం అసెంబ్లీ మీడియా హాల్‌లో ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి,

› 2వ పేజీలో



**ఆత్మీయులను కోల్పోతే**

## వేగంగా వృద్ధాప్యం

› 7

ఎంబీబీఎస్ కన్వీనర్ కోటా ప్రవేశాలకు

## నోటిఫికేషన్

**నేటి నుంచి 13 వరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు**

› 8

**సర్టిఫికెట్ల పరిశీలన తర్వాత తుది మెరిట్ జాబితా విడుదల**

## ఎస్సీ అభివృద్ధి కమిషనర్‌గా శ్రీదేవి

› 8

**ఐదుగురు ఐఏఎస్‌ల బదిలీ**


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 58 | 80 | 148 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 102 | 168 |


Conditions Apply.

Issued in the interest of consumers


# రేవంత్‌కు బుద్ధి చెప్తం

**అనుచిత వ్యాఖ్యలతో అవమానించిన సీఎంపై ప్రైవేటు టీచర్ల ఆగ్రహం**

## నల్లబ్యాడ్జీలతో రాష్ట్రవ్యాప్త నిరసన.. క్షమాపణలు చెప్పాలని డిమాండ్



నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ప్రైవేట్ పాఠశాల టీచర్లు

హైదరాబాద్, ఆగస్టు 3 (నమస్తే తెలంగాణ): 'ప్రైవేట్ స్కూళ్లలో ఇంటర్ పాసైనోళ్లు.. డిగ్రీ ఫెయిలైనోళ్లే పాఠాలు చెప్తున్నారన్న' ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై ప్రైవేట్ టీచర్లు భగ్గుమన్నారు. సీఎం హోదాలో ఆయన ఇలా మాట్లాడటాన్ని టీచర్లు జీర్ణించుకోలేకపోతున్నారు. తమను దారుణంగా కించపరచడాన్ని జీర్ణించుకోలేక పోయిన టీచర్లు శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన బాటపట్టారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను ప్రైవేట్ టీచర్లంతా ముక్తకంఠంతో ఖండించడమే కాకుండా సీఎం తక్షణమే తమకు క్షమాపణ చెప్పాలని, వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తమ మనోభావాలు దెబ్బతీసిన రేవంత్‌రెడ్డికి తమ సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం వద్ద చేయి చాచకుండా బతుకుతున్న తమపై ఎందుకింత అక్కసు అని మండిపడ్డారు. టీచర్ల మధ్య విభజన తెచ్చి సమాజానికి ఏం సంకేతాలివ్వదల్చుకున్నారని ప్రశ్నిస్తున్నారు. తాము ఎంఏ, ఎమ్మెస్సీ, బీఈడీ వంటి అర్హతలు కలిగి, ఒకటిరెండు మార్కులతో ఉద్యోగాలు కోల్పోయినవారమని, తమను ఇలా అవమానించడం తగదని ఆగ్రహం వ్యక్తం

› 6వ పేజీలో

# 'కేసీఆర్ ఉద్యోగాలు' మరో 1154

## ఏఈఈ రాతపరీక్ష ఫలితాలు విడుదల

## బీఆర్ఎస్ హయాంలోనే నోటిఫికేషన్లు, పరీక్షలు

## ముగిసిన వెరిఫికేషన్.. తుది ఫలితాల విడుదలలో టీజీపీఎస్సీ అలసత్వం

## ఎంపిక జాబితా కోసం ధర్నాలు, నిరసనలు

## ఎట్టకేలకు రిజల్ట్స్ విడుదల చేసిన టీజీపీఎస్సీ

హైదరాబాద్, ఆగస్టు 3 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో మరో 1,154 'కేసీఆర్ ఉద్యోగాలకు' అభ్యర్థులు ఎంపికయ్యారు. వివిధ ఇంజినీరింగ్ విభాగాల్లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్(ఏఈఈ) ఉద్యోగాల రాత పరీక్ష ఫలితాలు టీజీపీఎస్సీ అధికారులు విడుదల చేశారు. శనివారం 1,154 మంది అభ్యర్థులకు చెందిన ఎంపిక జాబితాను టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశారు. అయితే ఏఈఈ పోస్టుల భర్తీకి బీఆర్ఎస్ హయాంలోనే నోటిఫికేషన్లు విడుదల చేసి, రాత పరీక్షలు కూడా

› 6వ పేజీలో

# ఆడిట్ లేదు.. అరాచకమే!

**మార్క్‌ఫెడ్‌లో గాడితప్పిన ఎరువుల విక్రయం**

- కరీంనగర్ జిల్లాలో రూ.76 లక్షలు పక్కదారి
- ఎరువులు అమ్మిన సొమ్ము అధికారుల జేబుల్లోకి
- వరుసగా ఘటనలు.. కండ్లు తెరువని అధికారులు
- ఆడిట్ లేకపోవడంతో అధికారుల ఇష్టారాజ్యం
- అధికారులు, ప్రభుత్వ పెద్దల పాత్రపై అనుమానాలు

హైదరాబాద్, ఆగస్టు 3(నమస్తే తెలంగాణ): మార్క్‌ఫెడ్‌లో ఎరువుల విక్రయం గాడి తప్పింది. హెడ్ ఆఫీస్ అధికారుల నిర్లక్ష్యాన్ని ఆసరా చేసుకొని కిందిస్థాయి సిబ్బంది అందినకాడికి దోచుకుంటున్నట్టు వరుసగా జరుగుతున్న ఘటనలు వెల్లడిస్తున్నాయి. ఎరువుల విక్రయంలో ఆర్థిక అవకతవకలు జరుగుతున్నాయని తెలిసినప్పటికీ మార్క్‌ఫెడ్ అధికారులు మొద్దునిద్రపోతుండడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత అనుభవాలు కండ్ల ముందు ఉన్నప్పటికీ జాగ్రత్తలు తీసుకోకపోవడం వెనుక మతలబు ఏమిటనే సందేహాలు వినిపిస్తున్నాయి. దీని వెనుక అధికారుల హస్తం కూడా ఉందా అన్న అనుమానాలు

› 6వ పేజీలో



**యూరియా ఏదయా?**

జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం వద్ద యూరియా కోసం బారులు తీరిన రైతులు

# మూడు నెలల్లో ఎల్ఆర్ఎస్ పూర్తి

## నిబంధనల ప్రకారమే భూముల క్రమబద్ధీకరణ

## ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

## కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో పొంగులేటి



హైదరాబాద్, ఆగస్టు 3 (నమస్తే తెలంగాణ): లే అవుట్ రెగ్యులరైజేషన్ (ఎల్ఆర్ఎస్)ను 3 నెలల్లో పూర్తి చేయాలని అధికారులను రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూర్చే ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని చెప్పారు. శనివారం ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో

› 6వ పేజీలో

# యామినీ కృష్ణమూర్తి ఇకలేరు


## శాస్త్రీయ నృత్యంలో చెరగని ముద్ర

## కర్ణాటక గాత్ర సంగీతంలోనూ దిట్ట

శాస్త్రీయ నృత్యంలో తనదైన ముద్రవేసి అభిమానుల్లో చెరగని స్థానం సంపాదించుకున్న ప్రముఖ భరతనాట్య, కూచిపూడి నృత్య కళాకారిణి యామినీ కృష్ణమూర్తి (84) శనివారం కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో కొంతకాలంగా బాధ పడుతున్న ఆమె ఢిల్లీలోని అపోలో దవాఖానలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు.

› 7

## జలాశయాలు నింపి రైతులకు నీరివ్వండి



**రాజకీయాలు పక్కనపెట్టి నీటిని పంపింగ్ చేయండి**

**మంత్రి ఉత్తమ్‌కు హరీశ్‌రావు లేఖ**

› 5



## మరో రైతు ఆత్మహత్య

**పెట్టుబడి లేక.. అప్పులు తీర్చలేక బలవన్మరణం.. సిద్దిపేట జిల్లాలో విషాదం**

› 8

## గుండెపోటుతో ఆటోడ్రైవర్ మృతి

› 8

**3 నెలలుగా ఆగిన కిస్తీలు ఫైనాన్షియర్ల వేధింపులు వరంగల్ జిల్లాలో విషాదం**





## సమస్యలు తప్ప శాంతి లేదు

- ఢిల్లీలో సివిల్స్ విద్యార్థిని ఆత్మహత్య
- సూసైడ్ నోట్‌లో ఆవేదన వెల్లడి

› 7



**ఉద్యోగం రాదన్న మనస్తాపంతో**

## యువకుడి ఆత్మహత్య

› 9



## 'జీవన్‌దాన్'కు రెండు జాతీయ అవార్డులు

- అవయవదానంలో ఉత్తమ రాష్ట్రంగా తెలంగాణ
- ఉత్తమ ప్రోగ్రాం అధికారిగా స్వర్ణలత

› 12

## బీఆర్ఎస్ కార్యాలయాన్ని కూల్చేయండి



**లేదంటే కమిషనర్‌పై కేసు పెట్టి జైలుకు పంపండి**

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మరోసారి అక్కసు**

› 5